# రహదారులు అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 26:** ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులకు సూచించారు. శనివారం బుట్టాయిగూడెం మండలం బల్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలిశారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజా అవసరాల దృష్టిగా అవసరమైన ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. రోడ్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేకించి గ్రామాలను కలిపే ప్రధాన రహదారులపై మరమ్మత్తులు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ ఎస్ ఈ కె విజయరత్నం, ఈ ఈ కృష్ణ బాబుజి, డి ఈ సిహెచ్ హరికృష్ణ పాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు


# ఏలేరు రిజర్వాయర్‌కు పురుషోత్తపట్నం నుంచి నీటి విడుదల

**కాకినాడ, పెన్ ,జూలై 26:** పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం (స్టేజ్-2) నుంచి ఏలేరు రిజర్వాయర్‌లోకి జూలై 25న నీటిని విడుదల చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, రైతుల సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ముందస్తుగా ఈ చర్య చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానంగా పిఠాపురం ప్రాంత రైతుల సమస్యలను మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి వివరించగా, ఆయా ప్రతిపాదనల మేరకు నీటి విడుదలకు అనుమతినిచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. సాధారణంగా ఆగస్టు మొదటి వారంలో నీటి విడుదల జరుగుతుండగా, ఈసారి ముందుగానే జూలై 25న నీరు విడుదల చేయడం జరిగింది.జగ్గంపేట మండలం రామవరం వద్ద జరిగిన ఈ నీటి విడుదల కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “ఈ నీటి విడుదలతో ఏలేరు రిజర్వాయర్ పరిధిలోని భూములకు సాగునీటి అందుబాటు మెరుగవుతుంది. రైతులు ఇక ఖరీఫ్-2025 పంటల సాగు కోసం ఉత్సాహంగా ప్రణాళికలు రూపొందించుకోవచ్చు” అని తెలిపారు. సాగు కాలం, నీటి ప్రవాహ సమయాలను బట్టి రైతులు తగిన సమయంలో వ్యవసాయ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# తసర్ సిల్క్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మల్లికార్జున నాయక్

## వస్త్రం నేయడం 50 మందితో ప్రారంభమన్న అపూర్వ భరత్



**కూనవరం,పెన్ పవర్,జూలై 26.** మండలంలోని పైడిగూడెం గ్రామంలో నెలకొల్పిన తసర్ సిల్క్ శిక్షణ కేంద్రాన్ని మల్లికార్జున నాయక్ ఐఏఎస్, పిఓ అపూర్వ భారత్,గిరిజన కార్యదర్శి,ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సందర్శించారు. తసర్ సిల్క్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న గిరిజన మహిళలతో మల్లికార్జున నాయక్ మాట్లాడారు.పిఓ భరత్ మాట్లాడుతూ 2021లో పట్టు కాయల నుండి దారం తీయటం వరకు 50 మందికి శిక్షణ ఐటిడిఏ ద్వారా ఇవ్వటం జరిగిందని,2025 ఏప్రిల్ నుండి దారం నుండి వస్త్రం నేయడం శిక్షణను 50 మందితో ప్రారంభించడం జరిగిందని అన్నారు.వస్త్రం నేసిన పిమ్మట ప్రింటింగ్, డైయింగ్ మరియు డిజైన్ వర్క్స్ కొరకు మరో గోడౌన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జగన్నాథ రావు,మురళి,డీఎం అండ్ హెచ్ వో పుల్లయ్య,రుక్మాడయ్య,ఎస్ ఐ లతాశ్రీ పాల్గొన్నారు.

## చంద్రబాబు వల్లే

# రాష్ట్రాభివృద్ధి

## చెల్లూరులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**మండపేట.పెన్ పవర్.జూలై 26 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యమనీ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయవరం మండలం చెల్లూరు లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత చెల్లూరు లో మంత్రి కేశవ్ కు కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎన్ఆర్ఇజియస్ నిధులు రూ.40.00 లక్షలతో చెల్లూరు లో నిర్మించిన సచివాలయం-3 భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జల్ జీవన్ మిషన్ (జెజెఎం) నిధులు రూ.86.40 లక్షలతో నిర్మించిన ఇంటింటికీ మంచినీటి కుళాయి పథకాన్ని మంత్రి ప్రారంభించారు.మంత్రి మంచి నీటి బిందెను ఓ మహిళ కు అందజేశారు. ఎన్ఆర్ఇజియస్ నిధులు రూ.90.00 లక్షలతో నిర్మించనున్న పంచాయితీ రాజ్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. జల్ జీవన్ మిషన్ (జెజెఎం) నిధులు రూ.1.31 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. దాన్యం కొనుగోలు కమీషన్ నిధులు రూ.69.00 లక్షలతో నిర్మించనున్న డ్వాక్రా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. బహిరంగ సభలో మంత్రి పయ్యావుల మాట్లాడుతూ మండపేట నియోజకవర్గ ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. ఎంతో కార్యసాధకుడు, పని రాక్షసుడైన ఎమ్మెల్యే ను పొందడం వారు చేసుకున్న అదృష్టమని వేగుళ్ళ ను ఉద్దేశించి కొనియాడారు. దాదాపు 20 ఏళ్లుగా వేగుళ్ళ తనకు తెలుసునని, ఎప్పుడూ వివాదాలకు పోనీ గొప్ప సౌమ్యుడని కితాబిచ్చారు. తనకు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేసి ఆ వెంటనే బారెడు వినతి పత్రం కూడా అందించారని సభలో నవ్వులు పూయించారు. అనుకున్న పని పూర్తయ్యే వరకు విసుగు లేకుండా తిరుగుతూనే వుంటారని కొనియాడారు. ఓ తల్లి తన కుటుంబం కోసం ఎలా ఆరాటపడుతుందో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అలాగే రాష్ట్రం కోసం ఆరాటపడి పని చేస్తున్నారన్నారు. ప్రతి రూపాయి ఎంతో జాగ్రత్తగా ఖర్చు చేస్తూ ప్రజలకు ఉపయుక్తమైన పాలన అందిస్తున్నారన్నారు. అందరూ జిల్లా పరిధిలో ఉచిత ఆర్టీసీ కేటాయించాలని చూస్తే ఆయన మాత్రం ఎల్లలు లేని ఉచిత ప్రయాణాన్ని మహిళలకు అందించాలని ఆలోచన చేస్తున్నారన్నారు. ఒక ఆర్థిక శాఖ మంత్రి గా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కొన్ని విషయాల్లో తాను వెనక్కి తగ్గినా ముఖ్యమంత్రి చంద్రబాబు వెనక్కి తగ్గరని, మరింత మెరుగైన పథకాలు ప్రజలకు అందించాలని చూస్తారని పేర్కొన్నారు. భారతదేశం లో అప్పు కూడా పుట్టని దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ తయారు చేశారన్నారు. ప్రజలకు కనిపించే సమస్యలు కొన్ని అయితే కనిపించని నష్టం చాలా చేశారన్నారు. ఈ రాష్ట్ర సంపదను జగన్ దోచుకున్నాడన్నారు. కేవలం చంద్రబాబు పాలదక్షత తోనే రాష్ట్రం మరలా గాడిలో పడుతుందన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ చక్కటి సహకారం అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ దేశంలో పేదవాడి నోటి దగ్గర కూడు లాగేసిన చరిత్ర జగన్ కే దక్కుతుందన్నారు. అన్నా కెంటిన్ లను అన్నం తినే వారు ఎవరూ రద్దు చేయరని, కేవలం జగన్ మాత్రమే చేశారని విమర్శించారు. కేవలం వంద రోజుల్లో హంద్రీనీవా ప్రాజెక్ట్ ను పూర్తి చేసి నీరందించిన ఘనత చంద్రబాబుదన్నారు. ఈ రోజు కోసం మనం ఆలోచిస్తే రేపటి కోసం చంద్రబాబు ఆలోచిస్తారాన్నారు. ఈ తరం చుట్టూ మన ఆలోచనలు సాగితే భవిష్యత్ తరాల కోసం చంద్రబాబు ఆలోచన సాగిస్తారన్నారు. అలాంటి దార్శనీకుని హయాంలో తాము పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ గత నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన మండపేట నియోజకవర్గ ప్రజలకు జన్మ జన్మల రుణపడి ఉంటానన్నారు. ఐదేళ్లలో వైసీపీ నాయకులు అక్కడ రాష్ట్రాన్ని, ఇక్కడ మండపేట నియోజకవర్గాన్ని రౌడీ రాజ్యాంగ మార్చేశారన్నారు. ప్రస్తుతం చంద్రబాబు పగ్గాలు చేపట్టడంతో తిరిగి రాష్ట్రంలో రామ రాజ్యం మొదలైందన్నారు. గత ఏడాది కాలంలో ప్రజలకు ఏమేం చేశామో తెలియజేసేందుకు మంత్రి నారా లోకేష్ గొప్ప ఆలోచనతో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇప్పటికే మండపేట నియోజవర్గంలో 97 శాతం సుపరిపాలన కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన 3 శాతం కూటమి శ్రేణులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటిని ఖచ్చితంగా పలకరించి వెళ్ళే విధంగా ఇంటికి ఇంటికి ఆప్ లో 3 నిమిషాల వ్యవధిని కేటాయిస్తూ టెక్నాలజీ ను గొప్పగా వాడుతున్నారన్నారు. లోకేష్ ఎంతో పరిణితి చెందిన ఆలోచనలతో రాష్ట్ర ప్రజలను ఆకట్టుకుంటున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకం చిట్ట చివరి వ్యక్తి వరకు అందేవిధంగా ప్రతి ఒక్కరూ కష్టించి పని చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గం లో ఉన్న సమస్యలను అన్నింటిని విజ్ఞాపన పత్రం రూపంలో మంత్రికి ఇచ్చామన్నారు. వాటన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నట్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నింటా నిర్వీర్యం చేసిందన్నారు. అయితే ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం పట్టుదలతో పని చేసి పాలనను గాడిలోబోదుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్కడ జగన్ ప్రజా వేదిక కూలదోస్తే ఇక్కడ వైసీపీ నేత మండపేట లో వైశ్య సామాజిక వర్గీయులకు చెందిన గోడౌన్ ను కూలదోసారన్నారు. వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకు 20 గంటలు కష్టించి పని చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నీ చక్కదిద్దుతున్నారన్నారు. తాను అడిగిన వెంటనే నీటిపారుదల శాఖకు అవసరమైన 10 కోట్ల రూపాయలను విడుదల చేసిన మంత్రి కేశవ్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సభాముఖంగా చెప్పారు. 30 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే పది వేల ఎకరాలకు నీరు అందించే పనులను సైతం వైసీపీ ప్రభుత్వం నిరాక్ష్యం చేసిందన్నారు. తను చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత రైతులకు అండగా నిలిచే విధంగా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మంత్రి కేశవ్ ను ఎమ్మెల్యే వేగుళ్ళ, స్థానిక కూటమి నేతలు, డ్వాక్రా మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వివివి చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీ వర ప్రకాష్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, రెడ్డి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కళాశాల బాలికల వసతి గృహానికి ఎంపీ సానా సతీష్ బాబు చేయూత

## ఫ్యాన్‌ల అందజేత కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణ మూర్తి



**కాకినాడ, జూలై 26, పెన్ పవర్:** కాకినాడ జగన్నాథపురంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహం విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, తన సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా సహాయం అందించారు. వసతి గృహంలో పంఖ్యే లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే, తక్షణమే స్పందించి 9 ఫ్యాన్‌లను బహుకరించడం జరిగింది. శని వారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హారిష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎంపీ కార్యాలయం ఇన్‌చార్జి మేకా లక్ష్మణ మూర్తి, పార్టీ నాయకులు న్యూటన్ ఆనంద్, క్రికెట్ కోచ్ చార్లీ, రాజశేఖర్, రామశేషాద్రి తదితరులు పాల్గొన్నారు. వసతి గృహ వార్డెన్ సరస్వతి సమక్షంలో విద్యార్థినులకు ఫ్యాన్‌లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కార్యాలయం ఇన్‌చార్జి మేకా లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ ,“సానా సతీష్ బాబు గారు ప్రజల సంక్షేమానికి ఎల్లప్పు డు కట్టుబడి ఉంటారు. విద్యార్థినుల క్షేమం కోసం తమ ఫౌండేషన్ ద్వారా తక్షణమే స్పందించి ఈ సాయం అం దించారు. భవిష్యత్తులో ఈ వసతి గృహానికి అవసర మయ్యే మౌళిక సదుపాయాల విషయాన్ని ఎంపీ గారికి తీసుకెళ్లి, వాటిని సమకూర్చేం దుకు కృషి చేస్తాం” అని హామీ ఇచ్చారు.సానా సతీష్ బాబు ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి నడుస్తుండగా,ఫ్యాన్‌ల బహుకరణ విద్యార్థినుల్లో ఆనందాన్ని కలిగించింది. విద్యార్థినులు తమ అభినందనలు తెలియజేస్తూ, సమస్యలపై స్పందించిన ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పీహెచ్సీకి నూతనంగా బాధ్యతలు

## డాక్టర్ క్రాంతి సౌజన్య..



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై26:** ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ క్రాంతి సౌజన్య నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు రంపచో డవరం మండలం సీతపల్లి పీహెచ్సీ వద్ద సేవలు అందించిన ఆమె,ఇప్పుడు ఇందుకూరుపేట పీహెచ్సీకి డిప్యూటేషన్‌పై చేరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, ప్రస్తుతం వర్షాకాలం సాగుతున్న నేపథ్యంలో సీజ నల్ వ్యాధుల ప్రభావం పెరిగే అవకా శం ఉంది. అందువల్ల ప్రజలు ఆరోగ్య పరిరక్షణలో మరింత జాగ్ర త్తలు తీసుకోవాలి,అని తెలిపారు.ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిలువ కుండా చూసుకోవాలని,కాచి చల్లార్చిన నీళ్లే త్రాగాలని సూచించారు.మలేరియా,డెంగ్యూలాంటి వ్యాధుల నివారణకు దోమతెరలు తప్పనిసరిగా వాడాలని పేర్కొ న్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందంటూ ఆమె సూచనలు చేశారు. అత్యవసర వైద్య సేవల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్య రక్షణే తన ప్రధాన లక్ష్యమని డాక్టర్ క్రాంతి సౌజన్య స్పష్టం చేశారు.





# బంగారు కుటుంబాల గుర్తింపు ద్వారా పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి

## కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, జూలై 26, పెన్ పవర్:** ఆర్థిక అసమానతలను తొలగించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డా. షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీ4, స్వర్ణ ఆంధ్ర- 2047 విజన్ ప్లాన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన ఈ కార్యక్రమం తుది వ్యక్తి వరకూ చేరాలని, అందుకోసం బంగారు కుటుంబాల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని వారిని దత్తత తీసుకునేలా మార్గదర్శకులను ఎంపిక చేయాలని సూచించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, “నేను వ్యక్తిగతంగా 5 బంగారు కుటుంబాలను దత్తత తీసుకు న్నాను. జిల్లాలో ఇప్పటికే 1.02 లక్షల బంగారు కుటుంబాలు గుర్తించబడ్డాయి. వచ్చే నెల రెండో వారం నాటికి 80,000 కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తిచే యాలనే లక్ష్యంతో ప్రతి ఉద్యోగి, ప్రజాప్రతినిధి, రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య సంస్థలు ముందు కొచ్చి భాగస్వామ్యం కావాలి” అని స్పష్టం చేశారు.అదేవిధంగా పీ4పై సచివాలయం స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని స్థాయిల అధికారులకు, ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, స్వచ్ఛందంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. స్వర్ణ ఆంధ్ర %-% 2047 విజన్‌కు అనుగుణంగా జిల్లా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయా లని, ప్రతి నెల ఇండికేటర్ల వారీగా ప్రగతిని పర్యవేక్షించాలి అని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్వో జె. వెంకటరా వు, జిల్లా ప్రణాళిక అధికారి పీ. త్రినాథ్, హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె.శ్రీరమణి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం

# భక్తులతో కిటకిట

## ఒకే రోజు రూ. 54 లక్షల ఆదాయం





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 26:** కొనసీమ తిరుమ లగా ఖ్యాతి పొందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శనివారం జరిగిన పూజా కార్యక్రమాలు, ప్రత్యేక సేవల సందర్భంగా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేకువజామున ఆలయంలో మేలుకొలుపు సేవ,సుప్రభాత సేవ, వెంకటేశ్వర సహిత ఐశ్వర్య లక్ష్మీ హెూమం, అలంకరణ ఉత్సవం అర్చకస్వాముల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అనంతరం స్వామివారి మొదటి హారతిని స్వయంగా చూసే అవకాశం భక్తులకు లభించింది. ప్రత్యేకంగా ఏడు వారాల నోము నోసుకొనే భక్తులు ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేస్తూ “గోవింద” నినాదాలతో శ్రద్ధాభక్తులను వ్యక్తపరిచారు. ఆలయం చుట్టూ ఉన్న మాడవీధులు, ప్రాంగణం భక్తుల తోటి దినదిన ధ్వనులతో మారుమోగాయి. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో అన్ని విధాలా ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారి ఎన్.ఎస్. చక్రధర్ రావు తెలిపారు. భద్రత, తాగునీరు, పార్కింగ్, దారిద్యాప్తు వంటి అన్ని అంశాల్లో సజావుగా సేవలు అందించామని పేర్కొన్నారు. శనివారం ఒక రోజు భక్తులు సమర్పించిన విరాళాలు రూ. 54,55,230కు చేరినట్లు ఆలయ ఉప కమిషనర్ తెలిపారు. ఇది ఆలయ ఆర్థిక ఆదాయంలో రికార్డు స్థాయిలో నమోదైన రోజు కావడం విశేషం.



## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన నేతలు





**మండపేట. పెన్ పవర్ జూలై 26 :** నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక, ప్లానిం గ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్‌ను వివిధ నేతలు మర్యాద పూర్వ కంగా కలిశారు. వీవీఎస్ఎస్ చౌదరి గెస్ట్ హౌస్‌లో ఉన్న ఆయనను రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నియో జకవర్గ ఇన్ చార్జి వేగుళ్ళ లీలాకృష్ణ, బీజేపీ జిల్లా ఉపాధ్య క్షుడు కోన సత్యనారాయణలు వేరు వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సత్యనారాయ ణను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మంత్రికి పరిచయం చేశారు. అలాగే టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబును కూడా ఎమ్మెల్యే పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మంత్రికి శాలువా కప్పి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## 28న గోకవరంలో బంగారు వరలక్ష్మి కానుక -3

# లక్కీ డ్రా

### రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు



**గోకవరం, పెన్ పవర్,జులై 26:** బంగారు వరలక్ష్మి కానుక -3 లక్కీ డ్రా కార్యక్రమం ఈ నెల 28వ తేదీన గోకవరంలో ప్రారంభిస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడారు. మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలని సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుంచి బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక -3 శ్రీకారం చుట్టామన్నారు. ఈ నెల 28వ తేదీన సోమవారం గోకవరం సూర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన మహిళామూర్తులకు వరలక్ష్మి రూపులను ఉచితంగా అందజేస్తామన్నారు. 2023 సంవత్సరంలో శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం చేసుకొనే మహిళలు కోసం ఈ బంగారు వరలక్ష్మి కానుకను ప్రజల ముందుకు తీసుకువచ్చానని వెల్లడించారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం కావడంతో ఈ ఏడాది కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఇప్పటికి వరకు ఎవరూ నిర్వహించలేదన్నారు. ఈ బంగారు వరలక్ష్మి లక్కీ డ్రాలో కుల మతాలకు అతీతంగా ముస్లిం, క్రిస్టియన్లకు బంగారు రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. డ్రాలో గెలవక పోయినప్పటికీ కొంతమంది ముస్లిం మహిళలకు బంగారు వరలక్ష్మి రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. అందరు లక్ష్మీదేవిని ఎంతో గౌరవిస్తారని అన్నారు. ఈ నెల 28 తేదీన గోకవరం, 29న గోకవరం చుట్టు పక్కల గ్రామాలు, 30న కోరుకొండ మండలం శ్రీరంగపట్నం, ఆగస్టు 2వ తేదీన కోరుకొండ, 3న అల్లూరి జిల్లా ఇందుకూరుపేట, 4న ఉదయం రంపచో డవరం, మధ్యాహ్నం అడ్డతీగల, 5న సీతానగరం, 6న రాజానగరం గ్రామాలలో ఈ బంగారు వరలక్ష్మి కానుక లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జనరల్ సెక్రెటరీ స్వప్న కుమారి, సెక్రటరీ భారతి, వై.రామవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం బీజేపీ మండల అధ్యక్షులు కడబాల ఆదివిష్ణు, సూరిబాబు, కురసం రాజబాబు, పుట్టపల్లి చిన్న లీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తూర్పుగోదావరి జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు



**సీతానగరం, పెన్ పవర్, జూలై26:** తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా.కే. వెంకటేశ్వర రావు శనివారం నాడు సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు, పిహెచ్ సి దస్త్రాలు పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎమ్ హెచ్ఓ మాట్లాడుతూఒకపక్క వర్షాలు, మరోపక్క వరదలు వస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు భుజించాలన్నారు. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలని భోజనానికి ముందు చేతులు పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా మురుగునీరు మళ్లించే చర్యలు చేపట్టి పరిశుభ్రతపై దష్టి సారిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చున్నారు. డెంగీ వ్యాధికి కారకాలైన దోమలు వ్యాపించకుండా పాత వాటర్ బాటిల్స్, టైర్లు, కొబ్బరి చిప్పలు, పాత్రలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,అవసరమైన మందులు అన్ని అందు బాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భవనము పరిశీలించి స్లాబ్ లీకేజ్ అవుతుందని,ఎలెక్ట్రిక్ వైరింగ్ అంతా పాడైపోయిం దని గుర్తించి ఈ విషయాన్ని జిల్లాకలెక్టర్ వారికి మరియు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాది కార్ల దృష్టికి తీసుకెళతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్విలెన్స్ అధికారి డాక్టర్ రాజీవ్, ప్రాథమిక వైద్య అధికారులు డాక్టర్ ఏవికేచైతన్య , డాక్టర్. శైలజా రాణి, సిసి బి.రాజు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,





# సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం

**దేవీపట్నం/మారేడుమిల్లి,జూలై26:** ఏజెన్సీలోని సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం.శనివారం మారేడుమిల్లి మండలం సున్నంపాడు గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పలు విషయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బంది సంఖ్య,ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలని పేర్కొన్నారు.పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని,మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పాగింగ్ చేయాలన్నారు.గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పంచాయతీ పరిధిలో త్రాగునీటి బోర్లు మరమ్మతులకు లోనైనట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# వాహనదారులపై పోలీసుల కన్నెరుగు తనిఖీలు..

### ఇందుకూరు సెంటర్‌లో ఎస్ఐ షరీఫ్ మానిటరింగ్..





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై26:** మండలంలోని ఇందు కూరు సెంటర్ వద్ద ట్రాఫిక్ కట్టడి చర్యల్లో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ సారథ్యంలో జరిగిన ఈ తనిఖీలు కొనసాగాయి.రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,డ్రైవింగ్ లైసెన్స్, బీమా,పొల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనదారులకు స్పాట్‌లోనే చలానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ...ట్రాఫిక్ చట్టాల్ని ప్రతి ఒక్క రు పాటించాల్సిందే.వాహనపత్రాలు పూర్తిగా ఫోర్సులో ఉండాలి.నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం,అని హెచ్చరించారు. ప్రజల రక్షణ కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.క్రమశిక్షణతో వాహనాలు నడిపితేనే ప్రమాదాలపై కంట్రోల్ సాధ్యమ వుతుందని,ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.ఇకపై తరచుగా ఇలాంటి తనిఖీలు నిర్వహించనున్నట్లు సమాచారం.ఇందుకూరు సెంట ర్‌లో ఒక్కసారిగా తనిఖీలతో వాహనదారుల్లో కలకలం చోటుచేసుకుంది.స్థానికంగా ప్రజలు ఈ చర్యలకు మద్దతు తెలిపి,రోడ్ భద్రతకు ఇవి అవసరమన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# జగనన్న కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించండి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26:** జగ్గంపేట జగనన్న కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. జగనన్న కాలనీలో సౌకర్యాల లేమిపై స్థానిక వాసులు పాఠంశెట్టి సూర్యచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శనివారం సూర్యచంద్ర కాలనీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాలులేని నిరుపేదలకు గత ప్రభు త్వం జగ్గంపేటలో జగనన్న కాలనీలో 2900 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని, సుమారు 1000 మంది గృహాలు నిర్మిం చుకున్నారని సుమారు 500 గృహాలు నిర్మాణంలో ఉన్నా యని జగనన్న కాలనీలో గోతులు, బురద రోడ్లలో ప్రయా ణించలేక, త్రాగడానికి నీళ్లు లేక కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలాలుఇచ్చి గృహాలు నిర్మాణానికి ప్రభుత్వం సప కరించిందని రహదారి నిర్మాణం, త్రాగునీటి సదుపాయం చేయకపోవడంవల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిమెంట్ రోడ్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పం దించి సిమెంట్ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సమయం పట్టేలా ఉంటే ప్రజలు రాకపోకలకు వీలుగా ఉండే విధంగా కనీసం రోడ్లమీద క్వారీ డస్ట్ అయినా వేయించాలని, త్రాగునీటి సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులు, పాల కులు వచ్చి జగనన్న కాలనీలో సమస్యలు పరిశీలించి తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కొత్తపేట నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు





## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం పెన్ పవర్ జూలై 26:** రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కొత్తపేట నియోజకవర్గంలో పర్యటించి, "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రావులపాలెం మండలం గోపాలపురం గ్రామ పంచాయతీ సిద్ధార్థనగర్ లో 30 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్డు డ్రైన్లను ప్రారంభించారు. అలాగే, యాళ్ల వారి వీధిలో సంత మార్కెట్ వద్ద 60 లక్షలతో నిర్మించిన రోడ్డు, గోపాలపురం లాకుల వద్ద నాబార్డ్ నిధులతో 1.70 కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి రహదారికి శంకుస్థాపన చేశారు. పొడగట్లపల్లి గ్రామం లక్ష్మీపేటలో ర 45 లక్షల వ్యయంతో నిర్మించి న సిమెంట్ రోడ్డును కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం గౌడ కమ్యూనిటీ హాల్‌లో బీసీ సోదరులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమాల్లో మంత్రికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఇతర నేతలు ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ, కె.వి. సత్యనారాయణ రెడ్డి లు స్వాగతం పలికారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు సేకరించి, లబ్ధిదారుల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామని చెప్పారు. ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అన్ని "సూపర్ సిక్స్" పథకాల అమలు కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మందేశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనెతో ఘనంగా తైలాభిషేకములు



**కొత్తపేట, పెన్ పవర్, జూలై 26:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోవేంచేసియున్న శ్రీ మందేశ్వర శనేశ్వర స్వామి ఆలయానికి శనివారం పోటెత్తిన భక్తులు. పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి గ్రహ పీడిత ప్రభవాల నుండి ముక్తిని పొందుటకు స్వామివారికి స్వచ్ఛమైన నల్ల నువ్వుల నూనెతో శివలింగానికి అభిషేకాలు జరిపినారు. అనంతరం ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించి తరించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి అసిస్టెంట్ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి తైలాభిషేకం ద్వారా 1 లక్ష 31 వేల 555 రూపాయలు, అన్న ప్రసాదం విరాళాలుగా 20వేల833 రూపాయలు, మొత్తం వెరసి 1 లక్ష 52 వేల 388 రూపాయలు ఆదాయం వచ్చిందని ఒక ప్రకటనగా తెలియజేశారు.



# జగ్గంపేటలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26:** కాకినాడ జిల్లా జగ్గంపేటలో వ్యభిచార గృహంపై శనివారం పోలీసులు దాడి చేశారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్ఐ టి.రఘునాథరావు తమ సిబ్బందితో కలిసి వ్యభిచార గృహంపై దాడి చేసి ఒక నిర్వాహకురాలు, ఒక బాధితురాలు, ఇద్దరు విటులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ విలేకరులతో మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ పరిధిలోని జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల పరిధిలో జాతీయ రహదారి వెంబడి అనుమానిత వ్యభిచార ప్రాంతాలను ఇప్పటికే తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనుమానిత ప్రాంతాల్లో వారికి నోటీసులు జారీ చేయడం జరిగింద న్నారు. ఎక్కడైనా వ్యభిచారం నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎప్పటికప్పుడు మండల గ్రామాల్లో నిఘా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. దీనిలో భాగంగా జగ్గంపేట గ్రామం శ్రీరామ్ నగర్ లో కాంతం అనే మహిళ ఆధ్వర్యంలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేశామన్నారు.



# పరిశ్రమల స్థాపనకు వేగవంతమైన అనుమతులు

## - కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, జూలై 26:** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఏక గావక్ష విధానంలో గడచిన త్రైమాసంలో మొత్తం 486 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 449 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశాం. మిగిలిన 37 దరఖాస్తులు సంబంధిత శాఖల పరిశీలనలో ఉన్నాయి. వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి" అని స్పష్టం చేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకంగా పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్ తదితర సబ్సిడీల కింద ఉత్పత్తి, సేవా రంగాలకు చెందిన 31 యూనిట్లకు రూ. 67.44 లక్షల విలువైన రాయితీలను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ. రమణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణమూర్తి, అగ్నిమాపక అధికారి పీవీఎస్. రాజేష్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల శాఖ సిబ్బందితో పాటు వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.



# బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కస్తూరికి సత్కారం

**అమలాపురం పెన్ పవర్ జూలై 26:** భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా చిలకమర్రి కస్తూరి నియమించబడిన సందర్భంలో స్థానిక కూచిమంచి సీతమ్మ వీధిలో ఆమె నివాసం వద్ద మిత్రమండలి తరపున సభ్యులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ఆమెను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లయన్ వశిష్ఠ జోన్ ఛైర్పెర్సన్ కూచిమంచి సంధ్యారాణి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో, పార్టీ కార్యకలాపాల్లో ఎంతో నిష్ఠతో, విశ్వాసం, నాయకత్వ లక్షణాలతో ఆమె కృషి చేస్తున్న విధానం అందరికీ ఆదర్శప్రాయమైనదని అన్నారు. పల్లె ప్రజలతో సన్నిహితంగా మమేకమై, వారి సమస్యల పట్ల స్పందన చూపిస్తూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్తుల దాకా చేర్చిన తీరు ప్రశంసనీయమని విశ్రాంత ఉపాధ్యా యురాలు భమిడిపాటి శ్రీలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో పేరి లక్ష్మీ నరసింహం, లలిత, శిష్ఠా శ్రీహరి, కూచిమంచి కృష్ణ, పుత్సా కృష్ణ కామేశ్వర్, శ్రీకృష్ణ మూర్తి, విస్సాప్రగడ చిన్న, సాగర్, కె. భాను పాల్గొని, మున్ముందు ఆమె మార్గదర్శనంలో జిల్లా స్థాయి రాజకీయ, సామాజిక కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా అమలవుతాయని పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు.

# అప్రమత్తంగా ఉండాలి



**కుక్కునూరు,పెన్ పవర్,జులై 26 :** గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుక్కునూరు తహశీల్దార్ రమేష్ బాబు ప్రజలను అప్రమత్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గోదావరి పెరుగుతున్న కారణంగా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందికి సూచించారు. గోదావరి పరివాహక ప్రజలు నదీ స్నానాలకు గానీ,చేపల వేటకు వెళ్ళవద్దని తెలిపారు. వాగులు, కాలువ గట్లు ప్రజలు దాటావద్దని హెచ్చరికలు జారి చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు అధికారులు అందుబా టులో ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు అధికారులకు కానీ, తహశీల్దార్ కార్యాలయంకు గానీ సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# అధికారులు పూర్తికాని కాలనీలకు వెళ్లాలని నిర్వాసితుల పై ఒత్తిడి

## కనీస సౌకర్యాలు లేని పునరావాస కాలనీలు



**కూనవరం,పెన్ పవర్,జూలై 26.** పోలవరం ప్రాజెక్ట్ వలన మండలంలో ముంపుకు గురవుతున్న గ్రామాన్ని ముందుగా గుర్తించిన బొజ్జరాయి గూడెం గ్రామానికి 10 సం నుండి పునరావాస కాలనీలలో కనీస సౌకర్యాలు లేవని రేగులపాడు సర్పంచ్ బొగ్గా రామారావు మండిపడ్డారు. సర్పంచ్ మాట్లాడుతూ రేగులపాడు పంచాయితీలో బొజ్జరాయి గూడెం గ్రామాన్ని మండలంలో 41.15 కాంటూరు గ్రామంగా మొట్టమొదటిగా గుర్తించిన గ్రామమని అన్నారు. బొజ్జరాయి గూడెం గ్రామానికి ఎటపాక మండలంలో కాలనీ ఇవ్వడం జరిగిందని గ్రామస్తులతో కలిసి పునవాస కాలనీ శుక్రవారం నాడు సందర్శించారు. పునరావాస కాలనీలకు వెళ్లాలని ప్రభుత్వ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని కనీస వస తులు లేకుండా ఎలా వెళ్లాలని అన్నారు. కాలనీలలో విద్యాలయం, అంగన్వాడీ, కమ్యూనిటీ హాలు హెల్త్ సెంటర్ నిర్మించలేదని అన్నారు. పూర్తి అయిన గృహాలలో బిగించిన మీటర్లను ఎత్తుకెళ్లడం జరిగిందని, అస్తవ్యస్తంగా ఉన్నటువంటి నివాస గృహాలకు ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. కాలనీ స్థితిగతులను చూసి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు,పాయం సీతారామయ్య,సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,సర్పంచ్ నాగమణి,ఎంపీటీసీ అమ్మాజి,నానుపల్లి వెంకటేశ్వరావు,బొగ్గా సుబ్బయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.



# ముమ్మిడివరం మండల సర్వసభ్య సమావేశం

**అమలాపురం పెన్ పవర్ జూలై 26:** ముమ్మిడివరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షులు కోలా గంగాభవాని బాబ్జి అధ్యక్షతన సర్వసభ సమావేశం జరిగినది. సమావేశములో వివిధ శాఖలకు సంబందించి అన్ని విషయముపై రివ్యూ నిర్వహించినారు. సమవేశమునకు జడ్పిటిసి సభ్యులు కె.శివశంకరరావు , వైస్ ఎంపీపీ పాము నాగ మణి చిట్టిబాబు , వైస్ ఎంపీపీ సురేష్ , సర్పంచ్ అధ్యక్షులు మట్టపర్తి సత్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాడి వేంకటాచార్య, మండల పరిపాలనాధికారి టీఎస్ శేషగిరిరావు,విస్తరణాధికారి సిహెచ్. ఎల్.కళ్యాణి , తహశీల్దార్ టి సుభాష్ , మండల విద్యాశాఖాధికారి శంకర రావు, మండల ఇంజనీరింగు అధికారి డి ఈ ఓ ఇంచార్జ్ పి.వి.శ్రీనివాసరావు మండల స్దాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు మరియు మండల సిబ్బంది పాల్గున్నారు.




# ప్రజల మనసులో నిలిచిన నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమలాపురం పెన్ పవర్ జూలై 26:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలంలో,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పీ.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన హరిహర వీరమల్లు" చిత్రాన్ని ఘనవిజయం చేసినందుకు ప్రేక్షకులకు కొణిదల పవన్ కళ్యాణ్ అభిమానులకు-జనసైనికులకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. ఈ చిత్రం ఒక గొప్ప సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జనసేన అధినేత, ప్రజల మనసుల్లో నిలిచిపోయిన నాయకుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ప్రజల కష్టాలను అర్థం చేసుకొని రాజకీయాల్లోకి వచ్చి సేవ చేస్తున్నట్లుగానే,తన సినిమాల ద్వారా కూడా సమాజానికి సేవ చేస్తూ, ప్రభావవంతమైన సందేశాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, జిల్లా మరియు మండల స్థాయి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ నాగ శ్రీనివాస్ బ్రదర్స్‌కి పరామర్శ

**అమలాపురం పెన్ పవర్ జూలై 26:** పెన్ పవర్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ నాగ శ్రీనివాస్ పితృ యోగంతో బాధపడుతున్నారని తెలిసి పలువురు నాయకులు బంధువులు అభిమానులు రిపోర్టర్ నాగ శ్రీనివాస్ బ్రదర్స్ ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామపంచాయతీ పరిధిలోని కొండుకుదురు లంకలో స్వగృహం వద్ద నాగ శ్రీనివాస్ తండ్రి పెంట నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శనివారం పరామర్శించిన వారిలో కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామ సొసైటీ నూతన అధ్యక్షులు త్సవటపల్లి శ్రీను, సీనియర్ టిడిపి నాయకులు త్సవటపల్లి నాగేంద్రరావు (నాగు), కొండుకుదురు మాజీ సర్పంచ్ శీలం సత్యనారాయణ, మరో మాజీ సర్పంచ్ పెట్టా సుధాకర్, యాళ్ళ ఆనందరావు, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షులు శ్రీరెడ్డి సత్యనారాయణ, అల్లవరం మండలం కొమరగిరిపట్నం కి చెందిన సొసైటీ బ్యాంక్ సీఈవో కొమ్మూరి సత్తిబాబు, పి గన్నవరం మండలం ఏనుగుపల్లికి చెందిన గ్రంథం శీను, ఎరుకల లంకకు చెందిన కోనే రామకృష్ణ ,పలువురు రాజకీయ నాయకులు, బంధువులు అభిమానులు గ్రామస్తులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## రాకూర్తివారిపాలెం సొసైటీ అధ్యక్షులుగా బొక్కా వెంకట కుమార్

### సొసైటీ అభివృద్ధి కోసం అన్ని విధాలా పాటుపడతా



**కొత్తపేట,పెన్ పవర్, జూలై 26:** కొత్తపేట మండలం మోడేకూరు పంచాయతీ పరిధిలోని రాకూర్తి వారిపాలెం సొసైటీ అధ్యక్ష పదవిని బొక్కా వెంకట కుమార్ శనివారం అధికారికంగా స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామ సొసైటీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయనబాధ్యతలు చేపట్టారు.గతంలో టీడీపీ గ్రామశాఖ పార్టీ అధ్యక్షులుగా సేవలందించిన వెంకట కుమార్, పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.ఆయనలో ఉన్న నాయకత్వ లక్షణాలను,అందరినీ కలుకునే స్వభావాన్ని గుర్తించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందరీ ఆమోదంతో ఆయనను సొసైటీ అధ్యక్షుడిగా నియమించారు.అధ్యక్ష పదవిని చేపట్టిన వెంకట కుమార్, సొసైటీ అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేస్తానని, ప్రతి ఒక్కరితో కలిసి ముందుకు సాగుతానని, అని హామీ ఇచ్చారు.అలాగే, గొలకోటి సూర్యనారాయణ (ఏసు), గన్నవరపు చిన్న జోజి లను డైరెక్టర్లుగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీనివాస్, ధర్నాల రామకృష్ణ, గుబ్బల మూర్తి, పల్లి ఏసు,రెడ్డి శ్రీనివాస్, యల్లమెల్లి జగన్మోహన్, తాతాజీ, బూసి భాస్కరరావు, సరిపెల్ల రాజబాబు, గొలకోటి సత్తిబాబు, హెూతా రాము, చిలకలపూడి సుబ్రహ్మణ్యం, ఎలమంచిలి వెంకటేశ్వరరావు, కోటిపల్లి వెంకట్రావు,కురసా చిన్న , మైగపుల అమ్మిరాజు, చిట్టూరి ఆదినారాయణ, కముజు తాతాజీ, టి. సీతారామరాజు తదితరులు వెంకట కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తనకు ప్రోత్సహించి,సహాయ సహకారాలు అందించిన వారందరికీ బొక్కవెంకట కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పీ4 బంగారు కుటుంబం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

### రూరల్ ఎమ్మెల్యే పంతం





**కాకినాడరూరల్ ,జూలై 26, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 బంగారు కుటుంబం కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపు నిచ్చారు.కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ లో గల కాస్మో పాలిటిన్ క్లబ్ సమావేశ మందిరం లో శనివారం నిర్వహించిన కూటమి సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంతం నానాజీ గారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు పాల్గొన్నారు. సమావేశంలో కాకినాడ రూరల్ ఎంపీడీఓ సతీష్ పీ4 బంగారు కుటుంబాల కార్యక్రమంపై వివరంగా అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన చర్చలో గ్రామ స్థాయిలోని నాయకుల స్పందనను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ, "పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తోంది. రూరల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నాయకులు, అధికారుల సమన్వయంతో పర్యటించి బంగారు కుటుంబాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అర్హత కలిగిన పేద కుటుంబాలను స్థానిక ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, నాయకులు దత్తత తీసుకుని ఆ కుటుంబాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం వంటి సహాయాన్ని అందించాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు పాల్గొన్నారు. పీ4 కార్యక్రమం పట్ల కూటమి శ్రేణుల్లో విశేష స్పందన కనిపించింది.






# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

### మత్తు పదార్థాలు సేవించడం, ప్రోత్సహించడం, రవాణా పెద్ద నేరం

### విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ప్రత్తిపాడు జె ఎఫ్ సి లంకా గోపీనాథ్

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 26:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మండల్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భారత న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీత అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు ప్రత్తిపాడు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లంకా గోపీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో మెజిస్ట్రేట్ గోపీనాథ్ మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ చట్టాల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశలో స్నేహ బంధాల పట్ల విద్యార్థులు ఎక్కువ మక్కువ చూపుతారని ఇది సర్వసాధారణమన్నారు. విద్యార్థుల స్నేహం చేసేటప్పుడు మత్తు పదార్థాల వ్యసనపరులకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి మత్తు పదర్థాలు సేవించడం, ప్రోత్సహించడం, రవాణా చేయడం పెద్ద నేరాల పరిధిలోకి వస్తాయని ఎన్ డి పి ఎస్ కేసుల్లో 99% శిక్షలు పడ్డాయి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అవగాహన లేనివల్ల యువతను ప్రలోభాలకు గురి చేసే మత్తు పదార్థాల రవాణాకు డ్రగ్ మాఫియా యువతను ఉపయోగిస్తున్నారన్నారు. ఒక్క కేసులో చిక్కితే ఆ వ్యక్తితో పాటు ఆ కుటుంబానికి ఎన్నో చిక్కులు చుట్టుకుంటాయని, సమాజంలో గౌరవం పోతుందన్నారు. ఎన్ డి పి ఎస్ కేసుల్లో పడ్డ వ్యక్తుల జీవితం కటకటాల పాలై దుర్భరం అవుతుందన్నారు.

**ప్రిన్సిపల్ డా. డి.సునీత మాట్లాడుతూ** చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఈ భూమి పై ఉండే ప్రతి మనిషికి సమాన న్యాయం, స్వతంత్రంగా బ్రతికే హక్కు ఉందని, చట్టాల పై అవగాహన లేని వారికి విద్యార్థులైన మీరు అవగాహన కలిగించాలని కోరారు. ఏలేశ్వరం ఎస్ఐ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాలో కొంత మంది నేరగాళ్లు అమాయకులైన వారిని ఉపయోగించుకొంటున్నారని విద్యార్థులు చాలా జాగ్రత్త గా ఉండాలని, ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు ఉంటే సమాచారం సంబందిత పోలీసు స్టేషన్ లో ఇవ్వాలని కోరారు. సీనియర్ ప్యానల్ అడ్వకటే సుగుణ మాట్లాడ్నుత ర్యాగింగ్ వల్ల జరిగే అనర్ధాలను, తద్వారా వారి తల్లిదండ్రులు పడే ఇబ్బందులు, సమాజంలో జరిగే అనేక అంశాల గూర్చి తెలియజేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజాల చిట్టి బాబు మాట్లాడుతూ ఖాళీ ప్రోంసరి నోట్ పై, అదే విధంగా ఖాళీ చెక్ ల పై సంతకాలు చేసి ఎవరికి ఇవ్వొద్దు అని దాని వల్ల కలిగే అనర్ధాల గూర్చి విద్యార్థులకు వివరించారు. పానెల్ అడ్వకేట్ అవసరాల దేవి ఆర్‌టిఐ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె సురేష్, డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీ లక్ష్మి, శ్రీ వీరభద్ర రావు, డా. బంగార్రాజు, కుమారి మేరీ రోజలీనా, పుష్ప, సతీశ్, రాజేశ్ , పానెల్ అడ్వకటే బుగత శివ , అడ్వకేట్స్ నాగేంద్ర, రత్న కుమారి , ప్రసాద్ , అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే పరమావధిగా సేవలందించాలి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం పెన్ పవర్ జూలై 26:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా, ప్రతి రైతు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఊబలంక వ్యవసాయ సహకార పరపతి సంఘంకి నూతనంగా ఎన్నికైన చైర్మన్, సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్లిడి సుబ్బిరెడ్డి చైర్మన్‌గా, జంపన రామకృష్ణంరాజు గుత్తుల గోపాలకృష్ణ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ...రైతులు సమయానికి ఎరువులు, విత్తనాలు, రుణాలు పొందేలా నూతన కమిటీ చురుకుగా పనిచేయాలి. రైతు సంక్షేమమే పరమావధిగా భావించి నిస్వార్థంగా సేవలందించాలి." అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల అమలులో సహకార సంఘాల పాత్ర కీలకమని, స్థానిక వ్యవసాయ అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు భరోసా కలిగించేలా, వారి సమస్యలపై స్పందించేలా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



రెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కె.వి. సత్యనారాయణ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, సభ్యులను నేతలు అభినందించారు.



## లైసెన్సులు జారీ చేసిన మద్యం దుకాణాలు ద్వారానే మద్యం విక్రయాలు: ఆర్.మహేష్

**అమలాపురం రూరల్ పెన్ పవర్ జూలై 26:** ప్రభుత్వం లైసెన్సులు జారీ చేసిన మద్యం దుకాణాలు ద్వారానే మద్యం విక్రయాలు నిర్వహించాలని, బెల్టు షాపులకు ఏవిధమైన ఆస్కారం లేకుండా ఎక్సైజ్ సిబ్బంది పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో మద్యం విక్రయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆరు సర్కిల్లో 146 మద్యం షాపులు పది బార్లు ఒక టూరిజం రెస్టారెంట్ బార్ ఉన్నాయన్నారు. సమయపాలన పాటించడంతోపాటు అక్రమ మద్యం, కల్తీ మద్యం విక్రయాలు రవాణాలు జరగకుండా నిరోధించాలన్నారు. మాదక ద్రవ్యాలు ఆల్కహాల్ కలిగిన మందులకు సంబంధించిన చట్టాలను పటిష్టంగా అమలుచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణాను నిరోధించి, అక్రమ మాదక ద్రవ్యాల రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం, నాటు సారా, తయారీదారులపై ప్రత్యేక దృష్టి సారించి నియంత్రణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. షాపు వద్ద కొనుగోలు చేసి నేరుగా తీసుకునే వారిపై చర్యలు తీసు కోవాలని చుట్టుపక్కల ప్రజానీకానికి ఎటువంటి అసౌక ర్యం కలగకుండా చూడాలన్నారు. మద్యం అమ్మకాలకు అవసరమైన లైసెన్సులను జారీ చేస్తూ మద్యం దుకాణాలు లైసెన్సు షరతులను నిబంధనలను పాటిస్తున్నాయో లేదో తరచుగా తనిఖీలు చేపట్టాలన్నారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే పన్నులను వసూలు చేస్తూ కల్తీమద్యం, అక్రమ మద్యం రవాణా అమ్మకాలను పూర్తిగా అరికట్టాలన్నారు. మద్యం అమ్మకాల సమయాలు, ధరలు, విక్రయ పద్ధతులు వంటి వాటిని పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన. MRP ధరలకు మించి అమ్మకుండా చూడాల న్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సున్నితమైన ప్రాంతాలకు దగ్గరలో మద్యం దుకాణాలు ఉండకూడదనే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విజిలెన్స్ అండ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. నవోదయం 2.0 కార్యాచరణను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. కొమరగిరిపట్నంలో ఇటీవల లూజ్ మద్యం విక్రయాలపై ఒక కేసును నమోదు చేసి విచారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఒక స్క్వాడ్ ఇన్స్పెక్టర్, ఎస్సైలు పాల్గొన్నారు.



## హీరో రవితేజను పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26 :** సినీ హీరో మాస్ మహారాజ్ రవితేజ తండ్రి రాజగోపాల్ రాజ్ ఇటీవల స్వర్గస్తులయ్యారు. శనివారం హైదరాబాదులో రవితేజ నివాసంలో జరిగిన రాజగోపాల్ రాజు దశదిన కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ రవితేజను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట సురేష్ రాజు, బాబు, మాదారపు వీరబాబు,పాముల చంటి తదితరులు పాల్గొన్నారు.



# కోటి 28 లక్షల రూపాయలతో రోడ్డుకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



**అమలాపురం పెన్ పవర్ జూలై 26:** రాజోలు మండలం, కాట్రేనిపాడు రజక కమ్యూనిటీ హాల్ వద్ద కాట్రేనిపాడు నుండి పొన్నమండ వరకు 1 కోటి 28 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతోలి మంజూరైన 1.90 కిలోమీటర్ల బి.టి. మరియు సి.సి. రోడ్ వేయుటకు నేడు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ కాట్రేనిపాడు గ్రామం అంటే నాకు ప్రత్యేక అభి మానం ఉందని అన్నారు.కాట్రేనిపాడు గ్రామంలో ఇది వరకు 1.20 లక్షలతో ఒక రోడ్ శంకు స్థాపన చేశాం అని ఇది రెండవ రోడ్ శంకుస్థాపన అని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేటికీ రోడ్ల దారుణ స్థితిలో ఉన్నాయని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల పై ప్రత్యేక శ్రద్ధ సారిస్తున్నాం అని అన్నారు.ఇంకా చాల రోడ్స్ పూర్తి చేయాలని వాటిని తొందరలో పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. విద్యుత్ సరఫరా, మంచి నీటి సదుపాయాలుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాను భవిష్యత్తులో పూర్తి స్థాయిలో ఈ సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికా రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆలమూరు ఏడిఏగా సిహెచ్ కెవి చౌదరి

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 26:** ఆలమూరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్గా సిహెచ్ కెవి చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రంపచోడవరం ఏ డి ఏ గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏడిఏ నాగేశ్వరరావు గత నెల లో పదవీ విరమణ చేయడంతో ఆలమూరు ఎడిఎగా సిహెచ్ కెవి చౌదరిని నియమించారు. దీనిలో భాగంగా శనివారం ఆలమూరు ఏడిఏ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ కెవి చౌదరిని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తోపాటు పలువురు రైతులు అభినందించారు.



# ప్రజాదర్బార్‌లో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 26:** ప్రజలు ప్రతీ సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు హాజరై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తమ సమస్యల పరిష్కరించమని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులకు సమస్య తెలిపి సత్వరమే సక్రమ పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా మల్లేపల్లి లో తురాయి చెట్టు వద్ద నుంచి వేలిది వారి కాలవ వరకు రోడ్డు అద్వాన పరిస్థితుల్లో ఉండడంతో తక్షణమే రోడ్డు వేయించాలని మల్లేపల్లి రైతులతో కలిసి జనసేన జిల్లా కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయగా ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజా దర్బార్లో తెలియచేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా వంటి ప్రజా అవసరాలపై ప్రజా దర్బార్లో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమం మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గోకాడ రాంబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్ర రావు, కాళ్ల వెంకటేష్, నాగం వెంకటపతి, ఆయిల్ స్వామి, బిట్ర ప్రభాకర్ రావు, రామకుర్తి నాగేశ్వరరావు, నంద్యాల గోపాలం తదితరులు పాల్గొన్నారు.



# రంపచోడవరంను జిల్లాగా చేయండి

## పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు

## పీసా చట్టం ఉపాధ్యక్షులు కోటం జయరాజు

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.26:**ముంపు మండలాల ప్రజలు ఏదైన సమస్య పై పాడేరు వెళ్లాలంటే ఒకరోజు సమయం పడుతున్నదని,మండల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని,రంపచోడ వరంను జిల్లా గా చేయాలంటూ శనివారం చిన్న మట్టపల్లి పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు,పీసాచట్టం ఉపాధ్యక్షులు కోటం జయరాజు ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సర్ప%శీ%చ్ పీట్టా రామారావు,కోటం జయరాజు,ముత్యాల మురళీ,గూటాల ముత్యాలరావు జి.నవీన్ కుమార్,ఎస్ రావు పి.సత్య నారాయణ,పి.టికు, కరుణాకర్,కె.దుర్గా రావు యు. లక్ష్మణరావు,దుర్గా రావు,కె.రామారావు,ఎస్. విజయ్ కుమార్,పి.శేఖర్,పి.రాముడు, పి.బజారు,ఎం. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ వీరుల త్యాగాలు మరువలేనివి

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 26 :** కార్గిల్ వీరుల త్యాగాలు మరువలేనివని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. కార్గిల్‌లో వీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక తాళ్లూరు వారి సత్రంలో శనివారం నిర్వహించిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు బొలిశెట్టి రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మే 5, 1999న పాకిస్తాన్ చొరబాటు తర్వాత, మే నుంచి జూలై వరకు కార్గిల్ పర్వత శ్రేణులలో భారతదేశం పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగిందని, దాదాపు 84 రోజుల పాటు యుద్ధం జరుగగా, జులై 26, 1999న భారతదేశం విజయం సాధించిందన్నారు. అప్పటి నుంచి ఈ రోజును కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని, భారత సైనికుల త్యాగం, ధైర్యాన్ని స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. దేశ రక్షణలో మాజీ సైనికులు, అమర సైనికుల త్యాగం అజరామరమని, ప్రతీ ఒక్కరూ దేశభక్తిని చాటుతూ భవిష్యత్ తరాలకు మరింత విజయవంతంగా ముందుకు వెళ్లేలా అందించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మాజీ సైనికులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సురపతి కృష్ణారావు దంపతులు, బి.ఎస్.రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గా మోహనరావు, సీనియర్ నాయకులు చింతా శ్యామ్ సుందర్, కొత్త వీరభద్రరావు, అద్దేపల్లి వెంకట్రావు, రేపాక ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 26 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,04,420, అన్నదాన విరాళాల ద్వారా రూ. 56,716, కేశ ఖండన ద్వారా రూ. 6520 తులాభారం ద్వారా రూ. 400, లడ్డు ప్రసాదం ద్వారా రూ.20,805, మొత్తం రూ.1,88,861 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తవాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 26:** పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక కృష్ణుని గుడి వద్ద గల సాగర్ ఒకేషనల్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రావ ుస్వామి (బాబు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలి తాలు సాధించాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థులు స్నేహపూ ర్వక వాతావరణంలో మెలుగుతూ లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని ఆ దిశగా పాటుపడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్ పప్పుల దేవి, ప్రిన్సిపాల్ ముమ్మారెడ్డి అచ్యుత రామయ్య, సాగర్, కౌన్సిలర్ ఓబిలిశెట్టి గున్ని, గౌరవ అధ్యక్షుడు కఠారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 26 :** మహిళలు తమ కోసం రూపొందించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి జి. చంద్రమౌళీశ్వరి అన్నారు. మహిళా చట్టాలపై పట్టణ పరిధిలోని స్థానిక మెప్మా కార్యాలయంలో శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళల భద్రతకు అనేక చట్టాలు అమల్లో ఉన్నాయని, వాటిపై ప్రతీ ఒక్కరూ సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో అన్ని విభాగాలలో బాలికలు, మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ వివక్ష, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆపద సమయంలో కోర్టులను ఆశ్రయించి రక్షణ పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ వల్లిబాబు, న్యాయవాదులు మడికి రాంబాబు, అత్తిలి ప్రభూజీ, గణేష్, విశాలాక్షి, చంటి, నూతలపాటి అప్పలకొండ, మున్సిపల్ కమీషనర్ కె. శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ యు. జ్యోతీరాణి, మెప్మా సిఎంఎం జి. భ్రమరాంబ, సిఐ పి. విజయ్ శంకర్, ఎస్ఐ వి. మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ అభివృద్ధికి విశేష కృషి చేయాలి

### ఎంపీడీవో రాజు

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 26:** రైతు సేవల కోసం ప్రవేశ పెట్టిన సొసైటీలను నూతన చైర్మన్లు విశేష కృషి చేసి అభివృద్ధి చేయాలని ఎంపీడీవో ఏ.రాజు కోరారు. మండలంలోని నర్సిపూడి శ్రీ సోమేశ్వర పట్టాభి సూర్య భాస్కర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్మన్‌గా రాయుడు వెంకటస్వామి(బాబ్జి) తో పాటు సభ్యులుగా దూడల క్షైమంత రాజు, కండిబోట్ల బాలాజీ లు శనివారం బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించాలంటూ త్రిసభ్య కమిటీని ఆయన కోరారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన చైర్మన్ బాబ్జి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో పాటు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా చైర్మన్ బాబ్జికి పలువురు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దునే స్వామి నాయుడు, సొసైటీ చైర్మన్లు వంటిపల్లి సతీష్, మేకా రామన్న, మాజీ ఏఎంసి చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పీటీసీ రామానుజుల శేషగిరిరావు, రాయుడు సతీష్, నామాల సత్తిబాబు, గుత్తుల శ్రీరాములు, ఉండమట్ల బాలాజీ, మద్దిరెడ్డి సతీష్, సీఈవో జి.కొండలరావు, కార్యదర్శి శబరి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సిపూడి సొసైటీ చైర్మన్‌గా బాబ్జి బాధ్యతల స్వీకరణ



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 26:** మండలంలోని నర్సిపూడి శ్రీ సోమేశ్వర పట్టాభి సూర్య భాస్కర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్మన్గా రాయుడు వెంకటస్వామి(బాబ్జి) తో పాటు సభ్యులుగా దూడల క్షైమంత రాజు, కండిబోట్ల బాలాజీ లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వారిచేత సీఈవో కొండలరావు బాధ్యతలు తీసుకుంటున్నట్టు సంతకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ దునే స్వామి నాయుడు, సొసైటీ చైర్మన్లు వంటిపల్లి సతీష్, మేకా రామన్న, మాజీ ఏఎంసి చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పీటీసీ రామానుజుల శేషగిరిరావు, రాయుడు సతీష్, నామాల సత్తిబాబు, గుత్తుల శ్రీరాములు, ఉండమట్ల బాలాజీ తదితర కూటమి నాయకులు హాజరై అభినందనలు తెలిపారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందించాలంటూ త్రిసభ్య కమిటీని వారు కోరారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన చైర్మన్ బాబ్జి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో పాటు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా చైర్మన్ బాబ్జికి పలువురు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## కుట్టుమిషన్ సెంటర్ పరిశీలించిన ఎంపీడీవో రాజు



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 26:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషను ట్రైనింగ్ సెంటర్లు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్ ను ఎంపీడీవో ఏ.రాజు శనివారం పరిశీలించారు. అలాగే శిక్షణ పొందుతున్న మహిళలు తయారు చేస్తున్న డ్రెస్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే పని పట్ల అశ్రద్ధ వద్దని శిక్షణలో పూర్తి తర్ఫీదు పొందాలన్నారు. ఒక్కొక్క విడతకు ప్రభుత్వం అనేక రకాల పథకాలను విడుదల చేస్తుందని మహిళలకు ఉపాధి, వారి పురోభివఅద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు నడుస్తుందన్నారు. మహిళలు సొంతంగా వ్యాపారం చేయడానికి వీలుగా ప్రభుత్వం ఇటువంటి ఉపాధి పనులు కల్పిస్తుందని ఎంపీడీవో రాజు వివరించారు. అనంతరం శిక్షణ ఇచ్చే టీచర్కు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ టీచర్ కనకదుర్గ, ఆపరేటర్ సాయి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరుల అక్రమ కట్టడాలు తొలగించాలి

### ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి: ఆదివాసి జేఏసీ డిమాండ్

**చింతూరు, పెన్ పవర్, జూలై 26:** చింతూరు లో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యం మల్లికార్జున నాయక్ ఐఏఎస్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ జేఏసీ చైర్మన్ జల్లి నరేష్ మాట్లాడుతూ, ఐదవ షెడ్యూల్‌లో ఉన్న ఏజెన్సీ భూములపై 1/70 చట్టం ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో గిరిజనేతరులు ఏజెన్సీలో అక్రమంగా స్థిరపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని, హైకోర్టు ఆదేశాలను అధికారులందరూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న ప్రాంతాల్లో మాత్రమే నోటీసులు ఇచ్చి కొంతమేర తొలగింపు జరిగిందని, కానీ చాలా చోట్ల చర్యలు తీసుకోలేదని నరేష్ తెలిపారు. న్యాయస్థాన ఉత్తర్వులను అమలు చేయాలని, గిరిజనులకు రాజ్యాంగ హక్కులు రక్షించాలన్నదే వారి ప్రధాన కోరికగా చెప్పారు. ప్రిన్సిపల్ సెక్రటరీ మల్లికార్జున నాయక్ స్పందిస్తూ, అన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని, 1/70 చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.



తరువాత జరిగిన ఆదివాసి నాయకుల సమావేశంలో, చట్టాల అమలు కోసం ఆదివాసులు సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయపరంగా పోరాడుతూ దశలవారీగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ వైస్ చైర్మన్ శీలం తమ్మయ్య, మండల కార్యదర్శి కాకా సీతారామయ్య, మడివి రాజు, సోయం రవికుమార్ తదితర ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం





**ఆలమూరు, పెన్ పవర్,జూలై 26:** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలోని శ్రీ వినాయక కన్వెన్షన్ హాల్ లో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టోపై వైకాపా మండల అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు అధ్యక్షతన శనివారం జరిగిన వైయస్సార్సీపి మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగభృతి,అన్నదాత సుఖీభవ, 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటి హామీలను అమలు చేయలే దన్నారు. చంద్రబాబు పాలనతో ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత?

**చంద్రబాబు మోసాల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**నమ్మించి మోసాగించడం చంద్రబాబు నైజం**

**జగనన్న రాజ్యం మళ్లీ వస్తేనే పేదల కష్టాలు తీరుతాయి**

**జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి**

చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాల న్నారు. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ను గుర్తుకు తెస్తూ మండల పరిధిలో కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజాగళం, సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయన్నారు. అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయన్నారు. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత..? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత..? అనేది కూడా తెలుస్తుందన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేఖత వచ్చిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అంటూ టిడిపి చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. అనంతరం సురుకైన కార్యకర్తలతో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కర్రి నాగిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సిరిపురం శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, నెక్కంటి వెంకటరాయుడు, ఎన్.లావణ్య కుమార్ రాజా, గుణ్ణం రాంబాబు, నామాల శ్రీనివాసు, యనమదల నాగేశ్వరరావు, ఎన్.నాగమోహన్ రెడ్డి, ఎస్.కె షరీఫ్, ఆకుల పండు, కుడుపూడి శ్రీనివాసు, నెక్కంటి సూర్య ప్రకాషరావు, యు.సుందర విజయం, తోరాటి రాంబాబు, బుడ్డిగ చిన్న, దొండపాటి వెంకటేశ్వరరావు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం: ముదునూరి




**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 26 :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం వీరవాసరం మండలంలోని నవుదూరు గ్రామంలో గల పద్దాల వెంకమ్మ ఆలయం వద్ద వైయస్సార్సీపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు పాల్గొన్నారు. భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో "బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ" అనే నినాదంతో చంద్రబాబు పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల, జిల్లా వైయస్సార్సీపీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొని పార్టీ బలాన్ని ప్రతిబింబించేలా చర్చలు జరిపారు.



## ఉడిముడి సొసైటీలో ఎరువుల అమ్మకాలను ప్రారంభించిన వాసంశెట్టి సత్యం



**కె గంగవరం పెన్ పవర్ జులై 26:** కే.గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలోని ఉడిముడి సహకార వ్యవసాయ సేవా సంఘం (సొసైటీ) లో శనివారం నుండి ఎరువుల అమ్మకాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గాలి మకర జ్యోతి వెంకటేష్ ఆధ్వర్యంలో అతిధికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సత్యంని శాలువాతో సత్కరించి సొసైటీ అభివృద్ధిలో భాగస్వాములుగా కొనసాగేలా ఆశయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ ఉత్పాదకత పెరిగేలా నాణ్యమైన ఎరువులు సమయానికి అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తమైంది.




# స్వర్ణాంధ్ర సాధన దిశగా సుపరిపాలన

## వాణిజ్య పన్నుల శాఖామంత్రి పయ్యావుల కేశవ్

**అమలాపురం పెన్ పవర్ జూలై 26:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధన దిశగా ముందుకు సాగుతుందనీ,రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నుల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కోనసీమ జిల్లా రాయవరం మండల పరిధిలోని చెల్లూరు గ్రామంలో సుమా రు రూ 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సచివాలయం 3 భవనాన్ని స్థానిక శాసనసభ్యులు అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం నరేగా నిధులైన 90 లక్షల తో నూతనంగా నిర్మించనున్న పంచాయతీరాజ్ డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రూ 1.31 కోట్ల అంచనాలు వ్యయంతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ 86.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఇంటింటికి మంచినీటి కుళాయి పథకాన్ని ప్రారంభించారు. సుమారు రూ 69 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళాశక్తి భవనం శంకుస్థాపన భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్ర ప్రజల ఆలోచ నలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ రాష్ట్రాన్ని అభ్యుదయ పదంలో నడిపిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు తీసుకుని వచ్చేలా ఆర్థికంగా పూర్తి సహకారం అందిస్తోందన్నారు.పోలవరం అమరావతి ఇతరత్రా కార్యక్ర మాలకు నిధులను సమకూ రుస్తోందని తెలిపారు. అభివృద్ధి ప్రదాతగా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికై రేయింబవళ్లు శ్రమిస్తూ స్వర్ణాంధ్ర సాధనకై కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం ఏఎంసిలో బిజెపికి చోటేది..?

## కమలనాథులు ఆగ్రహం.. ప్రమాణ స్వీకారం బహిష్కరణకు సిద్ధం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 26:** వ్యవసాయ మార్కెట్ కమిటీ లో బిజెపికి చోటు దక్కలేదు. దీంతో ఆ పార్టీ నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీంతో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమి మధ్య విభేదాలు ఈ సంద ర్భంగా బయటపడ్డాయి. ఏఎంసీ పాలకవర్గం నియామ కంలో కూటమి భాగస్వామ్య పక్షమైన భారతీయ జనతా పార్టీకి ప్రాతినిధ్యం దక్కలేదు. దీంతో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఈతకోట తాతాజీ సైతం మార్కెట్ కమిటీ లో మాకు అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన, తెలుగుదేశం పార్టీ ల మధ్య ఉన్న ఇబ్బందితో బిజెపికి అన్యాయం జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరగనున్న మార్కె ట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరిం చాలని బిజెపి నాయకత్వం నిర్ణయించుకున్నారు. పశ్చి మగోదావరి జిల్లాలో ఏఎంసి చైర్మన్ పదవి విషయంలో తొలుత నుండి వివాదాస్పదంగా ఉంది. మొట్టమొద టిగా ఈ పదవి ఎస్సీ మహిళకు కేటాయించారు. దీంతో జనసేన పట్టణ ఉపాధ్యక్షులుగా ఉన్న చాపల రమేష్ భార్య మంగా భాయ్ పేరు ఖరారు చేశారు. కొద్దిరోజులు అనంతరం ఏఎంసి చైర్మన్ పదవిని ఓసి మహి ళలకు రిజర్వ్ చేశారంటూ ప్రచారంలోకి వచ్చి మాజీ మున్సిపల్ కౌన్సిలర్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్న రామిశెట్టి సురేష్ సతీమణి పేరు ఖరారు అయిన ట్లు ప్రచారం జరిగింది. ఆ ప్రచారం ఒకరోజులోనే ఓసి మహిళకు కాదని పాత రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ మహి ళకు కేటాయించారని అధికారుల ద్వారా సమాచారం అందింది. అదే ఖరారై చాపల రమేష్ భార్యకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కింది. ఇందులో తెలుగుదేశం నుంచి 8 మందిని, జనసేన నుంచి చైర్మన్‌తో సహా ఏడుగురుతో మొత్తం 15 మందితో ఏఎంసి నూతన పాలకవర్గం ఏర్పడింది. ఆదివారం ఈ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఇందులో బిజెపికి ప్రాతినిధ్యం దక్కలేదు. తొలుత ఓసి మహిళ నుంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవికి బిజెపి తరఫున ఒక పేరు ఇవ్వాలని కోరడంతో కడియద్ద గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు పేరు స్థానిక బిజెపి నాయకత్వం ఇచ్చింది. కానీ చివరకు ఆమెకు డైరెక్టర్ పదవి రాకపోవడంతో బిజెపిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకంలో బిజెపికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అత్తిలి, తణుకు, ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో బిజెపికి ఒక్కో డైరెక్టర్ పదవి చొప్పున ఇచ్చారని తెలి పారు. కానీ తాడేపల్లిగూడెంలో మాత్రం ముందునుంచి ఇస్తామని చెప్పి చివరకు ఒక్క డైరెక్టర్ పదవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన, తెలుగు దేశం పార్టీల మధ్య ఉన్న గ్యాప్‌తో బిజెపికి అన్యాయం జరిగిందన్నారు.ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. బిజెపి నుంచి ఓసి మహిళ డైరెక్టర్ పదవికి పేరు తీసుకుని కమిటీ లో. పేరు లేకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. ఆమెకు ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదన్నారు. ఆమె అడుగుతుంటే సమాధానం చెప్పలేక సతమతమవు తున్నానన్నారు. ఆదివారం జరిగే మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తల అభిప్రాయం మేరకు బాయ్ కాట్ చేయాలనే ఆలోచనలో ఉన్నామన్నారు. అయితే ఈ విషయం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి వెళ్లడంతో ఆయన తనతో మాట్లాడారన్నారు. ప్రమాణ స్వీకారానికి రావాలని ఎమ్మెల్యే బొలిశెట్టి కోరినట్లు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ తాతాజీ తెలిపారు. అయినప్పటికీ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి వెళ్లాలా, వద్దా అనేది కార్యకర్తలతో ఆలోచించి తుది నిర్ణయం తీసుకుంటామని తాతాజీ తెలిపారు.



# బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

## బంధనపూడిలో టిడిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం

**కాజులూరు,పెన్ పవర్,జూలై 26:** ఇటీవల బదిలీ అయిన గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బందిని స్థానికంగా ఘనంగా సత్కరించారు. సెక్రెటరీ ఎం. శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇ. వీరబాబు లాంటి సిబ్బంది గ్రామ అభివృద్ధిలో తమ సేవలను అందించినందుకు గుర్తుగా బంధనపూడి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. అభయాంజనేయ ఆశీస్సులు ఉంటాయని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకుడు, 7వ క్లస్టర్ ఇంచార్జ్ సలాది సాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనతో పాటు గ్రామ పెద్ద తలాటం సత్తిరాజు, నీటి సంఘం అధ్యక్షుడు సలాది శ్రీనివాసరావు, మోకన వాడపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంజిబాబు, టీడీపీ నాయకులు పి. అర్జున్, మోకన సత్యం, మోకన కామేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది గ్రామ అభివృద్ధిలో తమ పాత్రను నిబద్ధతతో నిర్వర్తించారని, వారి సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం చేస్తున్నామని నాయకులు తెలిపారు. అలాగే, ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా స్థానిక నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో మంచి స్పందనను పొందింది. బదిలీ అయిన సిబ్బందికి స్థానికుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

# గొల్లపాలెం గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం

## సుపరిపాలన సాధనకు కూటమి సభ్యుల ప్రత్యక్ష భాగస్వామ్యం

**కాజులూరు, జూలై 26, పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం భాగంగా గొల్లపాలెం గ్రామంలో శనివారం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించబడింది. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క శ్రీను, మాధవరం శ్రీరామ్ మూర్తి, అత్తిలి వెంకటరమణ తదితర కూటమి నాయకులు నాయకత్వం వహించారు. వారు గ్రామాన్ని చుట్టు చుట్టు తిరిగి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సుపరిపా లనకు తొలి అడుగు కార్యక్రమం గ్రామస్థాయిలో బలమైన పాలనను నెలకొల్పే ఒక మంచి ఆరంభం. ప్రజల మధ్య నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలను వివరించడం ద్వారా పాలనకు ప్రజల నమ్మకం పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.కూటమి సభ్యులు గ్రామాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజల అభిప్రాయాలను సమీక్షించి సంబంధిత అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందించి, తమ సమస్యలు నేరుగా కమిటీ సభ్యులకు వివరించారు. సుపరిపాలన %-% తొలి అడుగు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సమర్థత పెరిగే అవకాశాలు ఉన్నాయని నాయకులు తెలిపారు.




# ఏ ఉద్యోగి అయిన అంకితభావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 26:** ఏ ఉద్యోగి అయినా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు పొందుతారని మాజీ జెడ్పిటిసి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వీరం రెడ్డి కాశీబాబు అన్నారు. శనివారం కిర్లపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో పలు శాఖల్లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న పలు శాఖల ఉద్యోగులకు మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి కాశీ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగి అయినా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయడమే కాకుండా, ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం అదృష్టంగా భావించాలన్నారు. గెద్దనాపల్లి గ్రామంలో ఉద్యోగులు ఉత్తమ సేవలు అం దించి బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యా యులతోపాటు పలు శాఖల ఉద్యోగులను సన్మానించే కార్యక్రమం నిర్వహిం చడం పట్ల మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బదిలీపై వెళుతున్న పలు శాఖల ఉద్యోగు లను ఘనంగా సన్మానించారు. నూతనంగా విధులు చేపట్టిన పలు శాఖల ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బీశెట్టి సూరిబాబు, సూరిశెట్టి శ్రీనివాసు, పెదకంశెట్టి మల్లారావు,మొల్లేటి గంగారావు, మొగిలి అప్పారావు, కాళ్ళ వెంకటేష్, వెలుగు ఏ పి ఎం, శరకణం వేదకుమారి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల సురేష్ పోలీస్ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.










# గోదావరిలో ఉధృతి..

## గండి పోశమ్మ అమ్మవారి దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేత..

### ఆలయ కార్య నిర్వాహక అధికారులు వెల్లడి..

దేవీపట్నం,పెన్ పవర్,జూలై26: దేవీపట్నం మండలంలోని గొందూరు గ్రామంలో గోదావరి నది వరద ఉధృతి తీవ్రంగా ఉండటంతో ప్రసిద్ధి గాంచిన స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయాన్ని భక్తులకు తాత్కాలికంగా మూసివేసినట్టు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.వరద నీరు ఆలయ పరిసర ప్రాంతాలన్నింటినీ ముంచెత్తడంతో,భద్రత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గోదావరి నది అతి వేగంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో భక్తులు ఆలయం వైపు రావొద్దని,దర్శనాలు పూర్తిగా నిలిపివేసినట్లు స్పష్టం చేశారు.అలాగే ఎవరూ గోదావరి ఒడ్డుకు రావొద్దని,ఫోటోలు,సెల్ఫీలు తదితర కార్యకలాపాలకు గానీ నది దరిదాపులకూ వెళ్లరాదని హెచ్చరించారు.తిరిగి దర్శనాలకు అనుమతించే తేదీని తరువాత తెలియజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## దొనిపాటి మహేష్‌పై జరిగిన దాడి కేసులో మరో ఇద్దరు అరెస్ట్



అమలాపురం పెన్ పవర్ జూలై 26: అయినవిల్లి మండలం వెలువలపల్లి గ్రామానికి చెందిన దోనీపాటి మహేష్ కుమార్ పై దాడి కేసులో శనివారం మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్కె ప్రసాద్ తెలిపారు.. అమలాపురం పట్టణం అశోక్ నగర్ కు చెందిన మల్లాడి సుదర్శన్ ను. అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామానికి చెందిన తోట వెంకట నాగరాజును అరెస్టు చేశారు. వీరుపై ఎస్సీ ఎస్టీ ఫోక్సు యాక్ట్ 1989 చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగినట్లు డిఎస్పీ తెలిపారు. వీరు వద్ద నుండి ఒక మోటార్ బైక్, మూడు సెల్ ఫోన్లు,మహేష్ వద్ద తీసుకున్న ఒక ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే యుల్లమెల్లి విజయ్, ఉరదల బాలరాజు, యర్ర కృష్ణలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ తెలిపారు.





# అక్రమ కట్టడాలపై కౌన్సిల్ సమావేశంలో రసాభాస

## ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై నిలదీసిన కౌన్సిలర్ బదిరెడ్డి సతీష్ గోవింద్

ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 26: ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం కమీషనర్ ఎం సత్యనారాయణ శనివారం నిర్వహించారు.చైర్ పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన కౌన్సిలర్లకు అధికారులకు నమస్కరించి సభ ప్రారంభించమని అధికారులకు చైర్ పర్సన్ సూచించారు. కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ చైర్ పర్సన్ ఇంటి ఎదురుగా 2 ఎకరాల 78 సెంట్లు లో కోనేటి చెరువు ఉంది. గతంలో మత్స్యకారుల అవసరాల నిమిత్తం మత్స్యశాఖకి అప్పగించారు. ప్రస్తుతం చెరువు ను ఆక్రమిస్తూ భారీ కట్టడాలు నిర్మిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఏ విధమైన ప్లాన్ ఎప్పుడూ లేకుండా నిర్మాణాలు జరుగుతూ ఉంటే నగర కమిషనర్ ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. పట్టణ ప్రధాన పౌరులైన అలమండ సత్యవతి ఇంటి ఎదురుగానే ఆ అసామీ గృహ నిర్మాణం చేపడుతుంటే అధికారులు, చైర్ పర్సన్ ఎందుకు అభ్యంతరాలు పెట్టలేదని సతీష్ గోవింద్ సమావేశంలో ప్రశ్నించారు. నగర కమిషనర్ నాటకీయ పక్కిలో మాట్లాడుతూ తమ దృష్టికి అక్రమ కట్టడంపై ఫిర్యాదు మేరకు అధికారులను చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింద న్నారు. ఈ విషయమై టౌన్ ప్లానింగ్ ఇన్చార్జి టిపిఓ కుమార రాజా బదులు ఇస్తూ గృహ నిర్మాణం చేస్తున్న వ్యక్తికి నోటీసు ఇచ్చానని సమావేశంలో తెలిపారు. ఏదైనా వార్డులో చిన్న కట్టడం జరిగితే కూల్చివేసే నగర పంచాయతీ అధికారులు తమ కళ్ళముందే చైర్ పర్సన్ కుటుంబ సభ్యుడు అక్రమంగా చెరువును ఆక్రమించి నిర్మాణం చేపడితే చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. మరో కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం పట్టణంలో 120 గజాల నుండి 150 గజాల వరకు పేదవాళ్ళు ఎవరైనా గృహ నిర్మాణం చేపడితే కార్యాలయంలో ఒక్క రూపాయి జమ చేసి నిర్మాణం చేపట్టుకోవచ్చని అన్నారు. జీవో ప్రకారం సొంత స్థలాలు లో మాత్రమే. ప్రభుత్వ స్థలాల ఆక్రమించి కాదు అనే విషయం విస్మరించడం, అసలు విషయాన్ని పక్కదారి పట్టించడం విశేషం. పట్టణ ప్రధాన పౌరురాలు అయినా చైర్మన్ అలమండ సత్యవతి ఇంటి ఎదురుగానే మత్స్యశాఖ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని దీనిపై కౌన్సిల్ సభ్యులు అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేయాలని బదిరెడ్డి గోవిందు ప్రశ్నించారు. దీనిపై స్పందించిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రొసీడింగ్స్ చేయాలని చట్టం ఏం చెబితే అదే చేయాలని అధికారులకు సూచించారు. దీనికి సహించని బదిరెడ్డి గోవిందు మాట్లాడుతూ అధికారులు అక్రమ కట్టడాలపై నోటీసులు ఇచ్చుకుంటూ పోతే, నోటీసులు స్వీకరించిన గృహ యజమానులు , షాపు యజమానులు కోర్టు వెళ్లి స్టే తెచ్చుకోలేరా అని ఎద్దేవా చేశారు. కొంత మంది కౌన్సిలర్లు వారి పరిధిలో ఎవరైనా గృహ నిర్మాణాలు చేసుకుంటే డబ్బులు వసూలు చేసుకుంటున్నారని ఆరోపించారు. దీంతో కొంతమంది కౌన్సిలర్ లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆగ్రహించటంతో కౌన్సిల్ సమావేశం రసాభాసగా అయ్యింది. ఎవరెవరు ఎంతెంత తీసుకున్నారు నా దగ్గర లిస్టు ఉంది ఇప్పుడు తీసుకురాలేదు గాని వచ్చే సమావేశంలో నేను తీసుకువచ్చి అందరి ముందు ఉంచుతానని బదులిచ్చారు. పట్టణంలో కౌన్సిల్ సమావేశ హాలు ఎదురుగా అక్రమ కట్టడాలు జరుగుతూ ఉంటే కౌన్సిలర్ గా ఏం చేస్తున్నావని, వార్డుల్లో ఇంటి నిర్మాణాల్లో డబ్బులు వసూలు చేస్తున్న కౌన్సిలర్ల గూర్చి అజ్ఞాత వ్యక్తులు తనకు ఉత్తరాలు వ్రాస్తున్నారని, అవి చదివి వినిపించమంటారా అని గోవింద్ కౌన్సిల్లో నిలదీశారు. అంతటితో సభ్యులందరూ మౌనంగా వహించారు. దీంతో గత సమావేశంలో పట్టణంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులపై బిల్లులను సభ ఆమోదించడం తో సమావేశం ముగిసింది.

## జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో విశిష్ట పూజలు

### దాతల విరాళాలతో నిత్య అన్నదానం అభివృద్ధి







ఆత్రేయపురం,పెన్ పవర్ జూలై 26: మండలంలోని ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాలస్వామి ఆలయంలో శనివారం ఘనంగా విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వేకువజామున స్వామివారికి మేలుకొలుపు సేవ,అలంకారోత్సవం ఘనంగా జరిగింది.అర్చకులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, పుష్పాలంకారాలతో, శ్రీవిగ్రహానికి హారతులు సమర్పిస్తూ భక్తులలో భక్తి భావాన్ని కలిగించారు. ఆలయంలో దినసరి నిర్వహించబడుతున్న నిత్య అన్నదాన పథకానికి పలువురు దాతలు సానుకూలంగా స్పందించి తమ విరాళాలను అందించారు. విశాఖపట్నం మహానగరానికి చెందిన ఎస్. మోహిత్ దంపతులు 10,116 రూ,హైదరాబాద్ మహానగరానికి చెందిన వేమూరి సీతారామమూర్తి దంపతులు 10,116 రూ,రాజమహేంద్రవరంకు చెందిన డి. శ్రీనివాస్ దంపతులు ?10,116 విరాళంగా సమర్పించారు.స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ అధికారి ఏ. శ్రీనివాస్ దాతలను శ్రీ కేశవస్వామి చిత్రపటం, ఆలయ చరిత్ర పుస్తకం, శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.






## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

కాకినాడ,జూలై 26, పెన్ పవర్: భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "మేర యువ భారత్ %-% కాకినాడ జిల్లా" చేత కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు కోరింగ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవి కిరణ్ హాజరై, కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల వీరత్వం ఈరో జు పౌరులందరికీ గర్వకారణంగా నిలిచింది. దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలను యువత గుర్తించాలి" అన్నారు.ప్రతి ఏడాది జూలై 26న జరుపుకునే కార్గిల్ విజయ దినోత్సవం, 1999లో జరిగిన యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ పై సాధించిన అఖండ విజయాన్ని గుర్తుచేస్తుంది. దేశ రాజధాని న్యూఢిల్లీ ఇండియా గేట్ వద్ద ఈ సందర్భంగా ప్రధాన మంత్రి అమరజవాన్లకునివాళు లర్పించడం ప్రతి ఏటా ఆన వాయి తీగా కొనసాగుతోంది. కార్యక్రమంలో విద్యార్థులకు కార్గిల్ యు ద్ధం, దేశభక్తి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కోరింగ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ వైస్ ప్రెసిడెంట్ డైరెక్టర్ సీహెచ్. కాళికిమూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. గోవిందరావు, డి. శ్రీకాంత్ (జేసీఐ ప్రెసిడెంట్), "మై భారత్" కార్యక్రమ ప్రతినిధి ప్రకాశ్ గారు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి విశేషంగా హాజరయ్యారు.

## లాప్‌టాప్ దొంగతనంపై పోలీసుల మెరుపు ఆపరేషన్

| 11 లాప్‌టాప్‌లు స్వాధీనం-ఇద్దరు అరెస్ట్ | అవుట్‌సోర్స్ అటెండర్‌దే కుట్ర! స్నేహితుడితో కలిసి లాప్‌టాప్‌లు చోరీ | సెంట్రల్ జైల్లోకి నిందితులు పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందనలు |
|---|---|---|







దేవీపట్నం/రంపచోడవరం,పెన్‌పవర్,జూలై26: రంపచోడవరం గ్రా మంలోని ఆశ్రమ బాలికల హైస్కూల్ నుండి ఇటీవల కొన్ని లాప్‌టా ప్‌లు మాయమయ్యాయి.ఈ దొంగతనంపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేర కు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సూచనల తో,సీఐ మరియు ఎస్ఐలు చురుకైన దర్యాప్తును చేప ట్టారు. పోలీసులు రాత్రిపూట గస్తీలు నిర్వహిస్తూ నేరాలపై విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా గంగవరం మండలం కొత్తాడ గ్రామానికి చెందిన కోసు అనిల్ కుమార్ (31),అతడి స్నేహితుడు గడుతూరి రాజ్ కుమార్ (21) ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అనిల్ గత మూడు సంవత్సరా లుగా అదే స్కూల్‌లో అవుట్‌సోర్స్ అటెండర్‌గా పనిచేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.వారి నుంచి మొత్తం11 లాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం పోలీసుల సత్వర చర్యలను సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అభినందించారు.రాత్రిపూట గస్తీలు తిరుగుతూ,నేరాల నివారణకు నిబద్ధతతో పని చేస్తున్న రంపచోడవరం పోలీసులపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.